**Movie:** MayaBazar (1957) **Song:** Choopulu Kalasina Shubhavela **Lyricist:** Pingali Nageswara Rao

**Singers:** Ghantasala, P Leela **Music Director:** Ghantasala

---

చూపులు కలసిన శుభవేళ ఎందుకు నీకీ కలవరము ||2||

ఉల్లాసముగా నేనూహించిన అందమే నీలో చిందెనులే || చూపులు ||

చూపులు కలసిన శుభవేళ ఎందుకు నీకీ పరవశము ||2||

ఏకాంతములో ఆనందించిన నా కలలే నిజమాయెనులే || చూపులు ||

ఆలాపనలు సల్లాపములు కలకల కోకిల గీతములే... ||2||

చెలువములన్నీ చిత్ర రచనలే... ||2||

చలనములోహో నాట్యములే || చూపులు ||

శరముల వలెనె చతురోక్తులను చురుకుగ విసిరే నైజములే... ||2||

ఉద్యానమున వీర విహారమే.. ||2|| చెలి జడ ఓహో శౌర్యములే

చూపులు కలసిన శుభవేళ ఎందుకు నీకీ పరవశము ఎందుకు నీకీ కలవరము

www.telugulyrics.org